
సూర్య
ఆదివారం 12 మే 2024



# కార్మిక వ్యతిరేక, మతోన్మాద బిజెపిని ఓడించండి

- ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి.
- సిఐటి యు జిల్లా కోశాధికారి భాస్కర్.




దుబ్బాక మేజర్ న్యూస్: కార్మిక వ్యతిరేక మతోన్మాద బి జె పి నీఓడించి ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ను నిగెలిపించాలని సి ఐ టి యు జిల్లా కోశాధికారి భాస్కర్ అన్నారు.శనివారం రోజున దుబ్బాక మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక,మతోన్మాద బిజెపిని ఓడించి, వామపక్షాలు,లౌకిక శక్తులు బలపరిచిన ఇండియా కూటమి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని పిలుపునిచ్చారు.బిజెపి 10 సంవత్సరాల పాలన దేశ ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని మోసగించిందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు ద్రవ్యోల్బనం నిరుద్యోగం వంటి కీలక సమస్యలను కార్మికులను ఇతర ప్రజానీకాన్ని చుట్టుముట్టాయని కార్మికుల ఆర్థిక సమస్యలతో పాటు దేశ ప్రజలు ప్రజాస్వామ్యం ఫెడరల్ స్ఫూర్తి రాజ్యాంగ హక్కులు లౌకికతత్వం సామాజిక న్యాయం వంటి కీలక సవాళ్లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని పోరాడుతుంటే బీజేపీ ప్రభుత్వము మాత్రం ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు 178/- రూపాయలు ఉంటే సరిపోతుందని నిర్ణయించడం దుర్మార్గమని అన్నారు.కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని విమర్శించారు.వీటివలన యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె వేసే హక్కు రద్దు అయి 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటలకు పెంచే విధంగా నిర్ణయం చేయడం దుర్మార్గమని అన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేలకోట్ల లాభాలు కట్టబెట్టే కుట్రలు చేస్తుందని దీనివల్ల రైతాంగానికి, విద్యుత్ వినియోగదారులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఎం,వీ యాక్ట్ 2019 చట్ట సవరణ ద్వారా దేశంలో 16 కోట్ల మంది రవాణా రంగ కార్మికులకు ఉపాధిని దెబ్బతీసిందని విమర్శించారు. రైతులకు వ్యతిరేకమైన చట్టాలు తీసుకొచ్చి పోరాడుతున్న రైతుల పైన దాడుల దౌర్జన్యాలు చేసి 750 మంది రైతుల ప్రాణాలు తీసిన దుర్మార్గమైన పరిస్థితి బీజేపీ దని విమర్శించారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు హామీ ఇచ్చి మోసగించిందని,దేశంలోఎన్నడూ లేని విధంగా నిరుద్యోగశాతం పెరిగిందన్నారు.శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోయి,బడా కార్పోరేట్ వాస్తవ ఆదాయం వందల రెట్లు పెరిగిందని దీనికి బిజెపి ప్రభుత్వం వదానాలే కారణం అని విమర్శించారు. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచి పెట్రోల్,డీజిల్ ,గ్యాస్ ధరలు ప్రజలు మోయలేని భారంగా మారాయని విమర్శించారు.స్విస్ బ్యాంకులో నల్లధనాన్ని వెనక్కు తెచ్చి ప్రతీ ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తానన్న వాగ్దానం కూడా మోసగించారని గుర్తు చేశారు.ప్రభుత్వ విద్యా వైద్యా రంగాలను ప్రైవేట్ పరం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను గుండుగుత్తగా విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు అప్పగిస్తుందని విమర్శించారు.ఈ స్థితిలో ప్రజల దృష్టి మళ్లించేందుకు కుల మత ప్రాంతీయ వైశ్యాలను రెచ్చగొడుతూ ఇతర మతాల పట్ల విద్వేశం రెచ్చగొడుతున్నారని విమర్శించారు.దళిత గిరిజన మైనార్టీ తరగతులపై మూకుమ్మడి దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ తో సహా బీజేపీ పాలిత రాష్ట్రాలు అన్నిటిలోనూ మహిళలపై అత్యాచారాలు దాడులు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలక్టోరల్ బాండ్ల పేరుతో బిజెపి పార్టీకి 8262 కోట్ల రూపాయలు బిజెపి ఖాతాల్లో జమ కావడం అంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని అన్నారు.బీజేపీ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజాసంఘాలను, నిర్బందిస్తుందని ప్రశ్నించే వారిపై ఉపా లాంటి క్రూరమైన చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నదని ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ సిబిఐ ఈడి లాంటి చట్టబద్ధ సంస్థలను కూడా బిజెపి తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు దుర్వినియోగ పరుస్తున్నదని అన్నారు. రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కార్మికవ్యతిరేక కార్పొరేట్ మతోన్మాద బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని వామపక్షాలు లౌకిక శక్తులు బలపరిచిన ఇండియా కూటమి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మిక వర్గానికి ప్రజానీకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ సి ఐ టి యు నాయకులు లక్మీనారాయణ మెర్గు రాజు మల్లేశం లక్ష్మినర్సయ్య, రఫీ చంద్రం ప్రభాకర్ కనకయ్య స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలి మద్దూర్ ఎస్సై యూనస్




మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని మద్దూర్ ఎస్సై షేక్ యూనస్ అహ్మద్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ యూనస్ అహ్మద్ అలీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఈరోజు సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సూచించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గ్రామాల్లో ఎవరు గుంపులు గుంపులుగా గుమి కూడా కూడదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఎవరు ఉండకూడదని పార్టీల జెండాలు పట్టుకొని గాని పార్టీ గుర్తులతో ప్రచారాలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల మొబైల్ ఫోను అనుమతించబడవని ఎవరు మొబైల్ ఫోన్ తీసుకురావద్దని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే సురేష్ కుమార్ శెట్కర్‌ను గెలిపిస్తాయి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ ను గెలిపిస్తాయి అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య తెలిపారు అయన శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు ఐదు పథకాలు నెరవేర్చడం జరిగిందని తెలిపారు అందుకని ప్రజలు గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అయిన సురేష్ కుమార్ శెట్కర్ ను చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు.

# నీలం మధు గెలుపు కోసం కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ ఆరో వార్డు శ్రీకృష్ణ నగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ గుండు రవి ఆధ్వర్యంలో నీలం మధు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఏమాత్రం అభివృద్ధి చెందలేదు అని అన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అని వార్డు కౌన్సిలర్ గుండు రవి అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున రాష్ట్రానికి నిధులు కావాలి అంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే రాష్ట్రానికి అధిక నిధులు తీసుకురావచ్చు అని అన్నారు. సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో



కాంగ్రెస్ పార్టీ నీలం మధు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : అభివృద్ధిని చూసే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. శనివారం పెద్దశంకరంపేటకు చెందిన మైనార్టీ నాయకులు, పట్టణ పార్టీ కాంగ్రెస్ నాయకుడు ఆర్యన్ సంతోష్ ఎస్వీసీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండీ.సాబెర్హీ?స్సేన్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, రాష్ట్ర యూత్కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ల సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ షెట్కార్ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, సీనియర్ నాయకులు సురేందర్రెడ్డి, విగ్రాం శ్రీనివాస్ గౌడ్. ఆర్ఎన్.సంతోష్, నారాగౌడ్, సత్యనారాయణ, గంగారెడ్డి, వేణుగోపాల్ గౌడ్, విఠల్రెడ్డి, భానుగౌడ్తో పాటు పార్టీలో చేరిన వారిలో అహ్మదా?స్సేన్, జియా, షాకీర్, నిస్సార్, కజీమ్ తదితరులున్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్లో జిల్లాలోని ఓటర్లందరూ తప్పకుండా ఓటు వేసి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం రోజున ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 13వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 13వ తేదీన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవును ప్రభుత్వం మంజూరు చేసిందని అందరూ తప్పకుండా ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఓటర్లను ప్రకటనలో కోరారు.



# సీఎం రేవంత్ రెడ్డి రోడ్డు షోను తరలి వెళ్లిన బొల్లారం కాంగ్రెస్ శ్రేణులు

## సీఎం రేవంత్ రెడ్డి రోడ్డు షోను విజయవంతం చేసినందుకు కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు



జిన్నారం మేజర్ న్యూస్:మెదక్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం పటాన్చెరువు పట్టణంలో నిర్వహించే రోడ్డు షో ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్న సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పటాన్చెరు పట్టణానికి తరలి వెళ్లారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే కార్నర్ మీటింగ్ లో ఈ సందర్భంగా పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే రోడ్డు షోను విజయవంతం చేసినందుకు స్థానిక ప్రజలకు వి.చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య , స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , చంద్రారెడ్డి , రమణయ్య , మాజీ ఎంపీటీసీ రాజు , రమేష్ రెడ్డి , వెంకటయ్య , రాజ్ గోపాల్ , నర్సింహారాజు , సతీష్ , ఇమ్రాన్ , నవీన్ , ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోలా

## భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులతో తరలివెళ్లిన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:పటాన్ చెరు పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్ షో లా కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులతో కలిసి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు,ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# పెద్ద శంకరంపేటలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పెద్ద శంకరంపేట లో ఇంటిని ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట పట్టణంలోని విధుల గుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో భారీ ర్యాలీ నిర్వహించారు.. కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కార్ ను ఎంపీగా గెలిపించాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు.. సురేందర్ రెడ్డి దానంపల్లి నారా గౌడ్ విగ్రా నీ శ్రీనివాస్ గౌడ్.. రాజేందర్ గౌడ్ గంగారెడ్డి.. వేణుగోపాల్ గౌడ్.. సుభాష్ గౌడ్.. అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఆర్టీసీ బస్సు సీట్లో గుండెపోటుతో వ్యక్తి మృతి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నుండి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కూర్చున్న సీటులోని గుండెపోటు రావడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి శివారులో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న నాగధర్ గ్రామానికి చెందిన వడ్ల అంజయ్య సీట్లో కూర్చున్న సమయంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే చెందాడు.. విషయం తెలియగానే డ్రైవర్ బస్సును నిలిపివేసి అధికారులకు సమాచారం ఇచ్చాడు.. కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.

# బిజెపి కాంగ్రెస్ లకు తగిన గుణపాఠం చెప్పాలి : మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వీరోజిపల్లి జూకల్. మల్కాపూర్ కమలాపూర్ పెద్ద శంకరంపేట తదితర గ్రామాలలో జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ప్రస్తుతం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు.. వరి ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి అమలు చేయలేదని విమర్శించారు.. సింగూరు ప్రాజెక్టులో నల్లవాగు ప్రాజెక్టులో సాగునీరు ఉన్నప్పటికీ రైతులకు పంట పొలాలకు నీటిని అందించకుండా వేలకోట్ల రూపాయలు నష్టం చేస్తున్నారని విమర్శించారు.. కాళేశ్వరం బసవేశ్వర ప్రాజెక్టులు అనుమతులను రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.. నిజమైన సెక్యులర్ పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ మాత్రమే అని ఆయన వివరించారు.. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ప్రజలకు చేసింది ఏమీ లేదని ఏదేవా చేశారు.. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని.. కెసిఆర్ పాలనను గుర్తు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్.. జెడ్పిటిసి విజయరామరాజు.. వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. ఎంపిటిసి దత్తు నాయకులు సురేష్ గౌడ్. మాణిక్ రెడ్డి.. లింగయ్య.. పాండు .. రవి.. ఆయా గ్రామాలలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో పార్టీ నాయకులు శనివారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ బద్దిపడగ లలిత కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేడు జరిగే భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చింది అన్నారు. అధికారంలోకి వచ్చిన నుండి ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్, బిజెపి మాటలు నమ్మి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేష్ ను పార్లమెంటుకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తౌటి యాదగిరి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి సిపి అను రాద

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర పారా మిలటరీ దళాలు.
- పోలీస్ అధికారులు సిబ్బంది **2482**.
- అధునాతన సాంకేతిక ఉపయోగించి ఎన్నికల నిర్వహణ.
- ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.
- నచ్చిన,మెచ్చిన వ్యక్తికి ఓటు వేయాలి.
- ఓటు హక్కు వజ్రాయుధం.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పోలీస్ అధికారులు సిబ్బంది (2482) మందితో లోక్ సభ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిపి అనురాధ శనివారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర పారా మిలటరీ దళాలతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిద్ధిపేట కమిషనరేట్ లో ఉన్న అధికారులు, సిబ్బంది, జిల్లా స్థానిక సాయుధ బలగాలు, జిల్లా హోంగార్డులు, మొత్తం 1054 కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బలగాలు ఎస్ఎస్బి/సిఐఎస్ఎఫ్ అధికారులు మరియు సిబ్బంది. మొత్తం 450 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రైనింగ్ కానిస్టేబుళ్లు, ట్రైనింగ్ ఎస్సైలు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ట్రైనింగ్ కానిస్టేబుళ్లు, తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు, ఆర్టీసీ ఉద్యోగులు మొత్తం అధికారులు సిబ్బంది 978 మందిని తీసుకున్నట్లు అన్నారు. అధునాతన సాంకేతిక ఉపయోగించి ఎన్నికలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా అధికారులతో సమన్వయంతో కలసి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అన్నారు. జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ఈ నెల 13 న జరుగనున్నందున (1010), పోలింగ్ కేంద్రాలు వాటిలో క్రిటికల్/సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు (122), సాధారణ పోలింగ్ కేంద్రాలు (888), పోలింగ్ కేంద్రాలు సిద్దిపేట జిల్లాలో మరియు సరిహద్దు జిల్లాలైన కరీంనగర్, వరంగల్, మెదక్ జిల్లాలకు కొన్ని పోలింగ్ కేంద్రాలు కలసి ఉన్నాయన్నారు. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణ గురించి (105) మొబైల్ పార్టీలు, (26) క్యూఆర్టి (క్విక్ రెస్పాన్స్ టీమ్స్), (06) స్ట్రైకింగ్ ఫోర్స్, (04) స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించినట్లు తెలిపినారు. ప్రజలు ఓటర్లు ప్రజాప్రతినిధులు ఎన్నికల నియమాలు పాటించవలసిందేనని ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓట్లు వేయడానికి సమస్యాత్మకమైన పోలింగ్ బూత్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రిటికల్/సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినదనీ, ప్రతి పోలింగ్ కేంద్రానికి వెబ్ కాస్టింగ్ చేయడం జరిగిందన్నారు. నిఘా గురించి ప్రతి పోలింగ్ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగినదన్నారు. జియో ట్యాగింగ్/ వెబ్ కాస్టింగ్ వల్ల ఏ పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉంది అక్కడ ఉన్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీస్ కమిషనర్ మరియు ఇతర ఉన్నతాధికారులు నేరుగా పరిశీలించే అవకాశం ఏర్పడుతుందన్నారు. దీనివల్ల పోలింగ్ కేంద్రంలో ఏదైనా సంఘటన జరిగితే సత్వరమే పోలీస్ యంత్రాంగం అక్కడికి చేరుకొని తగు చర్యలు చేపడుతుందని తెలిపారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కమిషనరేట్ పరిధిలోని అన్నీ బార్డర్ పిఎస్ పరిధిలల్లో స్టాటిక్ సర్వే లెన్స్ టీమ్స్ (11), చెక్ పోస్టులను ఏర్పాటు చేసి జియో ట్యాగింగ్ చేయడం జరిగినీదన్నారు. చెక్ పోస్ట్ లు 24 లీ 7 నిరంతరాయంగా వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపినారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందనీ, జిల్లాలో మోడల్ కోడ్ కండక్ట్ టీమ్స్ (26), జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ (11) టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగినదనీ, వీడియో సర్వేలెన్స్ టీమ్స్ ను నియోజకవర్గానికి ఒకటి చొప్పున 4 లుగు టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగినదని,రెవిన్యూ సిబ్బంది తో కలసి సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ అధికారులకు సిబ్బందికి మరియు కేంద్ర బలగాలకు పోలింగ్ ముందు రోజు, పోలింగ్ నాడు, పోలింగ్ తర్వాత నిర్వహించవలసిన విధుల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట జిల్లాలో 144 సెక్షన్ అమలు సిద్దిపేట జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ఈ 13 న ఉన్నందున, సిద్దిపేట జిల్లా పరిధిలో ఎన్నికలు జరిగే గ్రామాలలో పట్టణాలలో, మండలాలలో, పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఈ నెల 11 నాడు సాయంత్రం 5 గంటల నుండి 14 నాటి ఉదయం 5 గంటల వరకు 144 సి.ఆర్.పి.సి సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ-విజిల్ యాప్ ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన, ఎలాంటి నేరపూరిత చర్యలకు దిగిన, ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు యువకులు స్పందించి ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని ఫోటోలు వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలింగ్ కు 48 గంటల ముందు రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ సంక్షిప్త సందేశాలు ఎస్ఎంఎస్, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ సందేశాలు పంపే వారిపై, దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళి ఎవరైనా ఉల్లంఘిస్తే, ఎన్నికల సమయంలో ఏ చిన్న సంఘటన జరిగినా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667306, మరియు సమాచారం డైల్ 100 కు ఫోన్ చేసి తెలపగలరు, వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపినారు. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలు ప్రజా ప్రతినిధులు సహకరించాలని సూచించారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు వేయడానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినా మని తెలిపినారు. ప్రజలు యువకులు యువతులు ఓటు వేసేటప్పుడు ఓటు యొక్క విలువను గుర్తుంచుకొని ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి, ఎందరో మహానుభావుల త్యాగఫలం,ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ అవతరించిందని గుర్తుంచుకొని మీకు నచ్చిన మెచ్చిన వ్యక్తులకు ఓటు వేయాలని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం సూచించారు.

# మరోసారి కాంగ్రెస్'కు అండగా నిలవండి

**మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**

**13'న చేయి గుర్తుపై ఓట్లు వేసి నీలం మధు ముదిరాజ్'ను భారీ మెజారిటీతో గెలిపించండి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ప్రజలు బాగా ఆలోచించి సమర్థవంతమైన నాయకుడిని ఓట్లు వేసి ఎన్నుకోవాలని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిశాయని, ఇక నిర్ణయం ప్రజల చేతుల్లో ఉందని అన్నారు. బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రజా పాలన అందించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి గత పదేళ్ల కాలంలో జరిగింది ఏమీ లేదన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు. మాయమాటలు చెప్పే బీ.ఆర్.ఎస్, బిజెపి'లను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు.మరోసారి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నీలం మధు ముదిరాజు ని మెదక్ ఎంపీగా గెలిపించాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. పక్కా ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలంటే కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకే ఓట్లు వేసి గెలిపించాలన్నారు. అస్తమే మన అభయ హస్తమన్నారు. 13'వ తేదీన పారిశ్రామిక వాడలోని ఓటర్లందరూ సమయోచితంగా వ్యవహరించి బాగా పని చేసే బీసీ నాయకుడు నీలం మధు ముదిరాజ్ యొక్క చేయి గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలన్నారు.

# 5 వార్డు లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకులు బషీర్

**కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయం**

**కాంగ్రెస్ యువ నాయకులు బషీర్**



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా ఐడిఏ బొల్లారం పురపాలక సంఘం లో కొనసాగుతోంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 5'వ వార్డు లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ యువ నాయకుడు బషీర్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో బొల్లారం మున్సిపల్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని నిధులన్నీ దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు . సకలజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలనీలో కార్యకర్తలతో, మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్, సింహాచలం , జైరాం , ఢిల్లీ , సాయి , మున్నా , ప్రసాద్ , మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పట్టణ యువత అధ్యక్షులు బిట్ల ప్రేమ్ కుమార్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పట్టణ యువత అధ్యక్షులు బిట్ల ప్రేమ్ కుమార్ సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నిర్మల జగ్గారెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. బిట్ల ప్రేమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు ప్రజలకు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్లు అయిన వెంటనే 15 ఆగస్టులోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడీల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ,సాబెర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# దూల్మిట్టలో బి,ఆర్,ఎస్ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దూల్మిట్ట మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మండల అధ్యక్షులు మంద యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మంద యాదగిరి మాట్లాడుతూ నేడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచినప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రానికి ఎలాంటి అభివృద్ధి చేసింది లేదన్నారు. నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు ఎవరు మోసపోకూడదని బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ దూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు స్వర్గం లక్ష్మయ్య, గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భావండ్లపల్లి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ పోతరాజు మధు, మండల నాయకులు నాచ గోని వెంకట్ గౌడ్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 5 వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలొ పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకులు బషీర్

**కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయం**
**కాంగ్రెస్ యువ నాయకులు బషీర్**



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా ఐడిఏ బొల్లారం పురపాలక సంఘం లో కొనసాగుతోంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 5'వ వార్డు లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ యువ నాయకుడు బషీర్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో బొల్లారం మున్సిపల్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని నిధులన్నీ దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు . సకలజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలనీలో కార్యకర్తలతో, మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు, కాంగ్రెస్ నాయకులు బాలయ్య, వెంకటేష్, ఓం ప్రకాష్, నరేష్, మంగీలాల్, సంజీవ్, ఉపేందర్, చింటూ, రాజు, అజయ్, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
# నీలం మధుకు అండగా నిలవండి

**బొల్లారం మున్సిపల్ 6వార్డ్ కౌన్సిలర్, గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి**
**చేయి గుర్తుపై ఓట్లు వేసి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించండి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ప్రజలు బాగా ఆలోచించి సమర్థవంతమైన నాయకుడిని ఓట్లు వేసి ఎన్నుకోవాలని ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిశాయి కాబట్టి ఇక నిర్ణయం ప్రజల చేతుల్లో ఉందని అన్నారు.బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రజా పాలన అందించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆరు గ్యారంటీలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు. మాయమాటలు చెప్పే వ్యక్తులను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు.మరోసారి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నీలం మధు ని మెదక్ ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పక్కా ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలంటే కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకే ఓట్లు వేసి గెలిపించాలన్నారు.హస్తం మే మన అభయ హస్తమన్నారు. 13'వ తేదీన పారిశ్రామిక వాడలోని స్థానిక ప్రజలందరూ సమయోచితంగా వ్యవహరించి బాగా పని చేసే బీసీ నాయకుడు నీలం మధు యొక్క గుర్తు చేయి గుర్తు చేయి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

# పట్టణంలో బీజేపీ నాయకుల భారీ ర్యాలీ




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సదాశివపేట పట్టణ శాఖ అధ్యక్షులు కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద నుండి భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారిని గెలిపించాలని ప్రజలను కోరుతూ ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రజలను పువ్వు గుర్తుకు ఓటు వేయాలి లని మోడీ నాయకత్వాన్ని బలపరచాలని నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రి చేయాలంటే ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం శివాజీ చౌక్ నుంచి సదాశివపేట పట్టణ బిజెపి కార్యాలయం వరకు ర్యాలీ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ చౌక్ వద్ద కార్నర్ మీటింగ్లో నాయకులు మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు చిన్న పటేల్, శ్రీశైలం యాదవ్, పట్టణ అధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి గత పది ఏళ్లలో ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు అని భారతదేశం వికసిత దేశంగా మారడానికి దగ్గరలో ఉందని కావున ప్రజలు ఇతర పార్టీలు చెప్పే కల్లబొల్లి మాటలు వినకుండా ఇతరులు చెప్పే ఉచిత పథకాలకు లొంగవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బిజెపి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశిపేట పట్టణ ఇన్చార్జ్ సారా కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కే సతీష్, వి శ్రీశైలం మరియు పట్టణ సీనియర్ నాయకులు నరసింహ గౌడ్, శ్రీకాంత్ రాజ్, కే కృష్ణ, పోల వెంకటేశం, సంగమేశ్వర్, భవాని ప్రసాద్ యాదవ్, అశోక్ స్వామి, అంతారం నవీన్, పోలింగ్ బూత్ అధ్యక్షులు నర్సింలు, మిరియాల ఆంజనేయులు, సందీప్ గౌడ్, ప్రసాద్ రావు, ఆకాష్, రిషికేష్, ప్రభు, ఎల్లా అశోక్, చాపల మహేష్, సాయి కంటి విక్రమ్ అంజప్ప, సోమ నాగేష్, రామ్, కిరణ్ కుమార్, భగవాన్ గౌడ్, సాంబశివ, ప్రవీణ్,యాదగిరి, సిహెచ్ శ్రీనివాస్, కిరణ్, రవి యాదవ్, పవన్, తదితర పోలింగ్ బూత్ కార్యకర్తలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరిన కంభాలపల్లి గ్రామ మాజీ యంపిటిసి తలారి గాలయ్య, పెద్దగొల్ల మల్లేశం, సయ్యద్ కరీం, చీమల్ దారి వీరయ్య, చీమలదారి బుచ్చయ్య, అక్బర్,జాం పోచయ్య, ఇందూరి జనార్దాన్ లు మండలపార్టీ అద్యక్షులు పెద్దగొల్ల అంజనేయులు, మాజీ ఆత్మకమిటీ డైరెక్టర్ హన్ంత్ రెడ్డి, గ్రామశాఖ అద్యక్షులు మంతూరి సుధీర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తిరిగి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి మల్ల గౌడ్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ సుభాష్, మాజీ ఉప సర్పంచ్ జానీమియా, ఎస్ సి సెల్ అధ్యక్షులు ఇందూరి వీరయ్య, సీనియర్ నాయకులు, జంగయ్య గౌడ్, గంగారం యాదయ్య వారి అద్వర్యంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారి చేతుల మీదుగా కండువ కప్పి పార్టీలోకి తిరిగి సాదరంగా ఆహ్వానించడం జరిగినది.

# పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం. స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో

## పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- శనివారం సాయంత్రం **05** గంటలతో జిల్లా వ్యాప్తంగా ముగియనున్న ప్రచార కార్యక్రమాలు
- సైలెన్స్ పీరియడ్ లో **24** గంటలు పకడ్బందీ నిఘా కొనసాగించాలి
- బల్క్ ఎస్ ఎం ఎస్ లు, సామాజిక మాధ్యమాల్లో ప్రచార పోస్టులు సైతం నిషేధం
- శనివారం సాయంత్రం **05** గంటల నుండి **13**వ తేదీ సాయంత్రం **4** గంటల వరకు సభలు, సమావేశాలు రద్దు,
- ప్రజలు గుంపులుగా ఉండొద్దు. పటిష్ట పర్యవేక్షణలో భాగంగా ప్రజలు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలి...

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ బాలస్వామి, సిద్దిపేట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మెదక్ జిల్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, జిల్లా వ్యాప్తంగా ఓటర్స్ వివరాలు పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ఇలఝ కమిషనింగ్ ఎలక్ట్రానిక్



ఓటింగ్ యంత్రాల వివరాలు పి ఓ, ఓ పి ఓ, వివరాలు రిజర్వ్ లో ఉన్న బి యు, సి యు వివి ఫాట్స్, కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సర్వీస్ ఓటర్స్ వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్ సిసి టీవీ డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్ కౌంటింగ్ సెంటర్స్ పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు చేయుట పూర్తి సమాచారాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ వివరించారు శనివారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. 'స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధం. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని, పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో మొబైల్ అనుమతి లేదు' అని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని అన్నారు. ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా నిత్యం ఎఫ్ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాలతో అను నిత్యం పర్యవేక్షించడం తో పాటు ప్రతి మండలానికి క్విక్ రెస్పాన్స్ టీం లను నియమించడం జరిగిందన్నారు. మెదక్ జిల్లా పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఇందులో లో 2124 పోలింగ్ స్టేషన్లో 18,28210ఓటర్స్ ఉన్నారని 1244లొకేషన్స్ ఉన్నాయని తెలిపారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 93% ఓటర్స్ కు అందించామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించడం కొరకు కావలసిన 12 గుర్తింపు కార్డులు గురించి తెలియజేశారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం కొరకు జిల్లా కలెక్టర్ కేంద్రంలో సౌకర్యవంతంగా వినియోగించుకుంటున్నారని క్షేత్రస్థాయిలో చిన్న చిన్న సమస్యలు తలెత్తిన నివృత్తి చేసుకొని ఇప్పటివరకు 85 శాతం మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణ టీమ్స్ 24 గంటలు పాటు నిరంతరాయంగా పటిష్ట నిఘాలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ. తప్పక పాటించాలని, ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేసారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబంధనలను,, ఆర్ ఓల బాధ్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాల ఏర్పాట్ళులఝ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు , భద్రత చర్యలు, విడియో గ్రఫీ, ఫైర్ సేఫ్టీ చర్యలు, తదితర విషయాల పై కలెక్టర్ వివరించారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇస్తున్నట్లు, కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలా ఉండాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు, వీడియోగ్రఫీ చేయడం, పటిష్ట భద్రత చర్యలు, తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశామన్నారు. పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాం పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట పర్యవేక్షణ చేస్తూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, 45 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో లాండ్ ఆర్డర్కు విఘాతం కలవకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అదనపు బలగాలు ,డిఎస్పి, సి ఐ స్థాయి నుంచి బందోబస్తు నిర్వహిస్తారని 48 గంటల పోలీసులు శాఖ అప్రమత్తంగా ఉంటుందన్నారు. మొత్తం 171 కేసులకు గాను 241 మందిని బైండోవర్ చేశామన్నారు. ఈ ఎన్నికల్లో 88 లక్షల నగదు ,3,400 లీటర్ల మద్యం ,2000 క్వింటాళ్ల పీ డీ ఏస్ బియ్యం ను సీజ్ చేశామని మొత్తం రూపాయలు 1కోటి 45 లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, ఎన్నికల పర్యవేక్షకులు హరి దీప్ సింగ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి ; లోక సభ సార్వత్రిక ఎన్నికల విధులలో నియామకం కాబడిన ఉద్యోగులందరూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రిసైడింగ్ అధికారులు( పి ఓ ),అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు( ఏపీవో ) మరియు ఇతర పోలింగ్ అధికారులు( ఓపిఓ ) కేటాయించబడిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఉదయం 9.గంటల వరకు రిపోర్ట్ చేయాలని,రిజర్వ్ పోలింగ్ సిబ్బంది కూడా డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో అందుబాటులో ఉండాలని, ఈ విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నిక ల అధికారి శ్రీమతి క్రాంతి వల్లూరు ఆదేశాలు జారీ చేశారు.

# 144 సెక్షన్ అమలు




బెజ్జంకి, సూర్యన్యూస్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా తేది.11 సాయంత్రం 5 గం.నుండి ఎన్నికల తేదీ.13 సాయంత్రం 6గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ప్రతి ఒక్కరు సంయమనంతో ఓటు హక్కు వినియోగించుకుకోవాలని, పోలింగ్ కేంద్రం100 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులు గుంపులుగా సంచరించరాదని ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమాల్ని పాటించాలని. పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కృష్ణారెడ్డి సూచించారు.

# మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈనెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో శనివారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్ లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు మూడవ మరియు తుది ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఎన్నికల పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ లను కేటాయించినట్లురిటర్నింగ్ అధికారి, మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి సమక్షంలో మెదక్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల సిబ్బంది కేటాయింపునకు సంబంధించిన మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించే ఎన్నికల సిబ్బంది జాబితాను ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు కు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో పక్కాందిగా ఏర్పాట్లు

## జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పోలింగ్ అధికారులు ఈ.వి.ఏం. యంత్రాలను, పోలింగ్ మెటీరియల్ ను చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకుని, తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.శనివారం నర్సాపూర్ నియోజక వర్గం లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ సిబ్బందికి, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లి ప్రతి బస్సుకు జి.ఫై.ఎస్. ట్రాకింగ్ ఏర్పాటు చేశామని, తిరిగి రిసిప్షన్ కేంద్రాలకు వచ్చిన తరువాత క్లోజ్డ్ కంటైనెర్ ల ద్వారా స్ట్రాంగ్ రూమ్ లకు జి.పి .ఎస్. ట్రాకింగ్ ద్వారా తరలిస్తామన్నారు.పోలింగ్ సిబ్బంది ఎట్టి పరిస్థితులలోను తమకు కేటాయించిన కేంద్రాలలోనే బస చేయాలని, ఓటు గోప్యతకనుగుణంగా



పోలింగ్ కేంద్రంలో కంపార్ట్మెంట్, సిబ్బంది ఏజెంట్లు కూర్చునే విధంగా సిట్టింగ్ ఏర్పాటు చేసుకొని అవసరమైన ఫారాలను సిద్ధం చేసుకొని



ఉదయం 5. 30 గంటలకు పోలింగ్ ఏజెంట్ ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి క్లియర్ చేయాలని సూచించారు,.పోలింగ్ కు సంబంధించి ఓటింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తూ ఎటువంటి చిన్న సంఘటన దృష్టికి వచ్చినా వెంటానే తెలపాలన్నారు.

అనంతరం కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈసారి ప్రతి టేబుల్ దగ్గర ఓట్ల లెక్కింపును సి.సి.కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, కౌంటింగ్ హాల్ లో రౌండ్ వారీగా ఫలితాలను రిటర్నింగ్ అధికారి ప్రకటించేలా చూడాలని,పోలింగ్ ఏజెంట్ లకు తగు వసతులు కల్పించాలన్నారు.ప్రతి నియోజక వర్గానికి సంబంధించి రౌండ్ వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు ఇక్కడ ఏర్పాటు చేసున్న మీడియా కేంద్రంలో పాత్రికేయులకు అందించేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాలలో ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పట్లు చేయాలి

## జిల్లా ఎన్నిక అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికల నియమావళి అమలులో బాగంగా శనివారం బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కలశాల నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పట్ల ను పరిశీలించారు.కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలో లోపాలు లేకుండా పటిష్ట పర్చాలని ఆయన అన్నారు.కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, కౌంటింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అధికారులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై వెంకట్ రెడ్డి

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు ఈసందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సార్వతిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం శనివారంతో ముగియనున్నది నేపథ్యంలో సాయంత్రం 6 గంటల నుండి సోమవారం మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కాబట్టి ఐదు మంది కంటే ఎక్కువ ఒకచోట ఉండడం లేదా తిరగడం వంటివి నిషేధం మరియు ప్రచారాలు చేయకూడదు ఎక్కడ కూడా జెండాలు పార్టీ గుర్తులు కండువాలు వేసుకోకూడదు 48 గంటలు మద్యపానం షాపులు మూసి వేయడం జరుగుతుంది కాబట్టి కావున ఎవరైనా మద్యాన్ని అమ్మిన అక్రమంగా నిల్వ ఉంచిన డబ్బులు పంచినా ట్రాన్స్ఫర్ చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు.



# ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్ గెలుపుకోసం చివరి రోజు కావడంతో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు శనివారం నాడు రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలో గడప గడప తిరిగి మరియు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాది హామీ పథకం కూలీల వద్దకు వెళ్లి ప్రభుత్వం పెట్టిన హామీలను మరియు పెట్టబోయే హామీలను వివరించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమములో రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు ,రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ ప్రభాకర్ ,సింగీతం మాజీ సర్పంచ్ అంబన్న,,సీనియర్ నాయకుడు నాగభూషణం ,సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాజిద్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూస పటేల్ ,సీనియర్ నాయకుడు మొహమ్మద్ రఫిక్ మియ,యువనాయకులు రాజు కురుమ,మాజీ డిసిసిబి ఛైర్మెన్ బాలయ్య ,సీనియర్ నాయకులు సిద్దారెడ్డి, వీరేశం, మోగులయ్య,సీను, అనిల్,మోహన్, శ్రీనివాస్,సంగమేస్, నింగరాజ్ గ్రామస్థులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యావాపూర్‌లో ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం

## పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు మద్దతుగా భారీగా ప్రచారం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ యంజాల స్వామి శనివారం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కొనసాగింది గ్రామ శివారులోని చెరువులో ఉపాధి కూలీలు చేపట్టిన ఉపాధి పనుల దగ్గరికి వెళ్లి కూలీలతో సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ పథకాల గురించి వివరించారు. ముదిరాజ్ ముద్దుబిడ్డ నీలం మధును ఓట్లేసి గెలిపించాలని కోరారు. మెదక్ పార్లమెంటు సీటు కాంగ్రెస్ పార్టీకి దక్కినట్లయితే గ్రామంలో కావాల్సిన అభివృద్ధి పనులు చేసుకోవచ్చని స్వామి తో పాటు పార్టీ నాయకులు ఉపాధి కూలీలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ ప్రచారం



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో అదేవిధంగా నాగన్ కుంటా తాండ మరియు వివిధ తాండాలలో శనివారం జోరుగా గడపగడపకు కాంగ్రెస్ అనే అభివృద్ధి పదంతో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అలాగే జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షట్కర్ ను గెలిపిస్తే నారాయణఖేడ్ లో పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను మరియు గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటామని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సురేష్ షట్కర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్ నరసింహులు చరణ్ గౌడ్ సుదర్శన్ సంగయ్య శ్రీను నాయక్ శివ కమార్ తుకారం లక్ష్మణ్ జీవులు విజ్జు రావు సంగమేష్ నారాయణ కృష్ణ రమేష్ రవి రాములు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నేత ఇంట్లో రూ. లక్ష 22 వేలు పట్టివేత

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ప్రజలకు పంచడానికి సిద్దంగా లక్ష 22 వేల రూపాయలను బీఆర్ఎస్ నేత ఇంట్లో పట్టుకొని సీజ్ చేసినట్లు సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ నేత భూమయ్య గారి కిషన్ రెడ్డి ఇంట్లో పంరజలకు పచడానికి డబ్బులు సిద్ధం చేశారన్న సమాచారం మేరకు ఎన్నికల అధికారులు ఆయన ఇంట్లో రైడ్ చేసి లక్ష 22 వేల రూపాయలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా అధికారల పిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా డబ్బు మద్యం పంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సూర్య
ఆదివారం 12
మే 2024

# పటాన్ చెరు పారిశ్రామిక వాడలో జన జాతర

- సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో
- ఎంపీ అభ్యర్థి నీలం మధుకు
- మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం.
- ప్రచారం చివరి రోజు పటాన్ చెరు లో పర్యటించిన సీఎం
- సీఎంకు స్వాగతం పలికిన మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలా, టీపీసీసీవర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్
- సీఎంను భారీ గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు
- బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సీఎం రోడ్ షో
- భారీగా కదిలి వచ్చిన జనం.
- రామ లక్ష్మణుల్లా కలిసి పని చేయండి.
- నీలం మధు, కాటా శ్రీను రాజకీయ భవిష్యత్ కు భరోసా ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.
- రాజ్యాంగం మార్పు,రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదిక ఎన్నికలు
- పటాన్ చెరు కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం ప్రచార సభ సక్సెస్ తో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పటాన్ చెరు పారిశ్రామిక వాడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షోకు జనం జాతరల కదిలి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శనివారం చివరి రోజు కావడంతో మెదక్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే పలు మార్లు పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ప్రచారం చేసేందుకు మరోసారి శనివారం పటాన్ చెరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ శ్రేణులు భారీ గజా మాలతో సత్కరించారు. మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలా, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రచార రథంలో రోడ్ షో చేపట్టారు. ప్రచార రథంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రేవంత్ రోడ్ షోకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయడుకు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. దీంతో పటాన్చెరు పారిశ్రామిక వాడ జన సనీద్రోహనీగా మారింది. పటాన్ చెరు మెయిన్ రోడ్, పలు సెంటర్లు, కాలనీలు కాంగ్రెస్ జెండాలతో కలకలలాడాయి.

అనంతరం పటాన్ చెరు అంబేద్కర్ సెంటర్ కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నీలం మధు, కాటా శ్రీను రామ లక్ష్మణుల్లా కలిసి పని చేయండి.. మీ రాజకీయ భవిష్యత్ కు మేం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న 18వ లోకసభ ఎన్నికలు సంక్షేమం, అభివృద్ధి ప్రాతిపదికన జరగడంలేదని తెలిపారు. ఈ ఎన్నికలు రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదిక జరుగుతున్నాయని వివరించారు. మతాల మధ్య, మనుషుల మధ్య చిచ్చు పెట్టి కత్తులతో పొడుచుకునేలా బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. పటాన్ చెరు ప్రాంతం ఒక మినీ ఇండియా అని, కులాలకు, మతాలకు అతీతంగా ఇక్కడి ప్రజలు కలిసి ఉంటారని చెప్పారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే నీలం మధు ఎంపీగా గెలవాలన్నారు. ఆనాడు వైఎస్ హయాంలో మెదక్ అభివృద్ధి జరిగిందిని, మళ్లీ ఇప్పుడు ఉమ్మడి మెదక్ జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని పేర్కొన్నారు. మొన్నటి వరకు బిఆర్ఎస్,బీజేపీ వాళ్లు ఎంపీలుగా ఉన్నారు., వాళ్లు మెదక్ ప్రాంతానికి, ఇక్కడి ప్రజలకు ఏం చేశారో ఒక్కసారి ఆలోచన చేయాలని ప్రజలకు సీఎం సూచించారు. మెదక్ జిల్లా రైతులను ముంచి పోలీసులతో కొట్టించిన దుర్మార్గుడు బీఆరెస్ అభ్యర్థి అని పేర్కొన్నారు. వేల కోట్లు సంపాదించుకున్న ఆయన.. కేసీఆర్, హరీష్ కు వందల కోట్లు ఇచ్చి టికెట్ తెచ్చుకుండని విమర్శించారు. ఎమ్మెల్సీగా కొనసాగుతున్న బీఆరెస్ అభ్యర్థి ఇప్పుడు ఎంపీగా పోటీ చేస్తున్నాడన్నారు. పెగ్గు మీద పెగ్గు వేసినట్టు కుర్చీ మీద కుర్చీ వేసుకుంటారాని హెద్దేవ చేశారు . రాష్ట్రానికి వచ్చిన మోదీ, అమిత్ షా... రాంచంద్రపురం వరకు మెట్రో విస్తరణకు నిధులు, మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధికి నిధులు, బయ్యారం ఉక్కు కర్మాగారం గురించి ప్రస్తావిస్తారనుకున్నాం, ఇవేవీ ఇవ్వకుండా.. హిందూ ముస్లింల మధ్య కొట్లాట పెట్టాలని మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలు కత్తులతో పొడుచుకుని రక్తం చిందించాలని చూస్తున్నారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ గెలవాలన్నారు. ఇందిరమ్మ గెలిచిన మెదక్ నుంచి నీలం మధును బరిలోకి దించామని పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా, మాదిగల వర్గీకరణ కేసు గెలవాలన్నా, ముదిరాజులను బీసీ-డీ గ్రూప్ నుంచి బీసీ-ఏ లోకి మారాలన్నా నీలం మధును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు.

**నన్ను ఆశీర్వదించి, గెలిపించండి**
**ఎంపీ అభ్యర్థి నీలం మధు**

ఈ పార్లమెంట్ ఎన్నికలలో తనను ఆశీర్వదించి, గెలిపించాలని ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రజలను కోరారు. పటాన్ చెరు కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు పోటీ నుంచి పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ అధిష్టానం తనకు కల్పించిందని తెలిపారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. తనను ఎంపీగా గెలిపిస్తే సీఎం రేవంత్ సహకారంతో, కేంద్రం నిధులతో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# మెదక్ పార్లమెంటులో కమలం వికసిస్తుంది

## బిజెపి దళిత మోర్చ జిల్లా కార్యదర్శి డాక్టర్ నర్సీగల్ల నరేష్



తూప్రాన్ మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కమలం వికసిస్తుందని బిజెపి దళిత మోర్చ జిల్లా కార్యదర్శి డాక్టర్ నర్సీగల్ల నరేష్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశానికి ఒక ప్రత్యేక స్థానం ప్రధాని నరేంద్ర మోడీ వల్ల లభించిందని అన్నారు. ఐదు వందల ఏళ్ల క్రితం బాబర్ పరిపాలనలో ధ్వంసం చేసిన అయోధ్య రామ మందిరం మోడీ నాయకత్వంలో కల నెరవేరిందని తెలిపారు. నరేంద్ర మోడీ కలియుగంలో యుగ పురుషుడు అని కోనియాడారు. భారత దేశ భద్రతకు, మన సంస్కృతిని కాపాడేందుకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని డాక్టర్ నరేష్ సూచించారు. స్థాపన నుండే, భాజపా భారత జాతీయ కాంగ్రేసు ప్రధాన ప్రత్యర్థిగా ఉంది. భారతీయ రాజకీయరంగంలో నాలుగు దశాబ్దాలపాటు ఆధిపత్యము వహించిన కాంగ్రేసు పార్టీ వామపక్ష ధోరణులను తిప్పివేసేందుకు భాజపా ప్రాంతీయ పార్టీలతో పొత్తు కుదుర్చుకుంది. అయితే భాజపా భావజాల యుద్ధ నినాదము మాత్రం హిందుత్వమే భాజపా, అనేక ఇతర పార్టీల మద్దతుతో 1999 నుండి 2004 వరకు భారతదేశ ప్రభుత్వము భారత కేంద్ర ప్రభుత్వాన్ని పాలించిందనీ తెలిపారు. దాని సీనియర్ నాయకులైన అటల్ బిహారీ వాజపేయి ప్రధానిగాను, లాల్ కృష్ణ అద్వానీ ఉప ప్రధానమంత్రిగానూ పనిచేశారన్నారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో ప్రధాన పార్టీ అయిన భాజపా, భారత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షముగా 2014 మే వరకు కొనసాగింది. 2014 సార్వత్రిక ఎన్నికలలో లోక్ సభ లోని 543 స్థానాలకు మునుపెన్నడూ లేనన్ని స్థానాలు మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టిందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ అధికారం చేపట్టింది. గల్లీ లో ఏ పార్టీ ఉన్నా డిల్లీలో మాత్రం బిజెపి పాలన ఉంటేనే భవిష్యత్తులో దేశం పటిష్టవంతంగా ఉంటుందని అన్నారు. ముచ్చటగా మూడోసారి 400 సీట్లు గెలుపే లక్ష్యంగా చేసుకుని భారత దేశానికి పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలో మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి గా రఘునందన్ రావు బరి లోకి దిగి తన దైనశైలిలో అందరినీ కలుపుకొని ముందుకు సాగి విజయం వైపు పయనిస్తున్నాడు. ఓటర్ల మనోగతం కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పాలన కొనసాగించాలనే దృఢ సంకల్పం తో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్అర్ఎస్ బిజెపిలను ఓడించండి

## : సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు



మేజర్ న్యూస్ పుల్కల్,. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మరియు బిజెపి లను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు అన్నారు శనివారం నాడు పుల్కల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు అంతేకాకుండా సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అట్టి హామీలను తుంగలో తొక్కారన్నారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విడిచిన బిజెపికి ఇక రోజులు దగ్గర పడ్డాయన్నారు . దళిత సీఎం దళిత ముఖ్యమంత్రి అని గద్దెనెక్కిన కేసీఆర్ తెలంగాణను అప్పుల పాలు చేశాడు ప్రజలు ఆయనను గద్దె దించారు మళ్లీ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ ఎలక్షన్లో ఓట్ల కోసం తిరుగుతుంది మళ్లీ మనల్ని మోసం చేసే ప్రయత్నంలో కేసీఆర్ ఉన్నాడు కాబట్టి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు, అంతే కాకుండా మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మతకలహాలు పెరిగిపోయే ప్రమాదం ఉందన్నారు కావున ప్రతి ఓటరు ఆలోచించి జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని చేయి గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కర్ ను గెలిపించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మండల కార్యదర్శి కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్ మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ , లస్కర్ శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నె విట్టల్, ఎట్టి శ్రీనివాస్, మ్యాతరి పోచయ్య , గాండ్ల రాజు,దండు అడివయ్యా , మేతరి శ్రీనివాస్, వడ్డే లక్ష్మణ్, కనిగిరిదత్తు , టీ నగేష్, ఫక్రుద్దీన్, రజాక్ అలీ, భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.